
# ఆకర్షణ

## తాడేపల్లి భాగ్యలక్ష్మీ మాధవ్





"అనుబంధం... ఆత్మీయత... అంతా ఒక బూటకం..."

"ఆత్మతృప్తికై మనుషులు... ఆడుకునే నాటకం... వింతనాటకం"

"తాతా—మనుమడు" సినిమాలో "రామకృష్ణ" పాడిన పాట ఎక్కడో మైకులోంచి వినపడుతుంది.

"ఎంత వినకూడదనుకున్నా... శ్రవణేంద్రియాలకు "ఆకర్షణ" ఎక్కువై... తద్వారా మనసు కూడా అటే లాగుతోంది."

"అసలు బంధాలూ... బంధుత్వాలూ... ఆత్మతృప్తికోసమేనా? నిజంగా అవి కరువైనట్లేనా?"

ఛ... ఛ... అది సినిమా... ఇది జీవితం... నిజ జీవితంలో ఈ బంధాలే లేకపోతే... ఇక "మనుగడ"కి అర్థం ఏముంది?

"మరయితే......"

"ఇక ఇంతటితో నీ చదువు ఆపి... ఏదైనా... ఉద్యోగం చూసుకోవటం మంచిది రాజా!"

"తండ్రి గొంతు నెమ్మదిగా అయినా... దృఢంగా పలికింది."

"అది కాదు నాన్నా... ఏదో చెప్పబోయిన అతన్ని మధ్యలోనే ఆపేశారు రామనాథం గారు."

"చూడు! రాజా! ఇంతవరకూ... అప్పుచేశావో... సొప్పుచేశావో... నీకు తెలియకుండా... నీ డిగ్రీ నీచేతికొచ్చేటట్లు చేశాను. ఇక నీ కాళ్లమీద నీవు

నిలబడి... జీవితంలో పైకిరా... మనకే ఆస్తిపాస్తులూ ... లేవు. మనకి నీడనిచ్చే ఈ గూటి మీద కూడా ఎన్నో సిలిపిడలు... అవన్నీ తొలగించటానికే... నా జీవితకాలం సరిపోతుంది. భగవంతుని దయవలన... నువ్వొక్కడివే కాబట్టి ఇప్పటిదాకా నీకేలోటూ రాకుండా పెంచాను. కనీసం ఈ గూడన్నా నీకు మిగులుద్దామనే నా ఆశ. "కాదు కూడదు" అంటావా ఆపైన నీ ఇష్టం... నీకెలా మంచిదని తోస్తే అలాచేయి. ఆలోచించుకో... అంతే మారుమాట్లాడ నీయకుండా భుజంమీద కండువా వేసుకుని బయటకు వెళ్ళి పోయాడు... రామనాథం గారు.

రాజు అలా మౌనంగా నిలబడిపోయాడు.

అతనికి ఏంచేయాలో తోచటం లేదు.

"ప్రాథమిక విద్య దగ్గరనుంచీ కాలేజీ చదువువరకూ అన్నింటా ప్రథమశ్రేణిలో పాసయ్యాడు. అందరి మెప్పుదలకీ, పొగడ్తలకీ అర్హుడయ్యాడు. బి.కాం. పాసవగానే ఎమ్.కామ్. చెయ్యాలని తర్వాత ఎల్.ఎల్.బి. ఇలా తన కలలకు అంతులేదు. కానీ ఆదిలోనే హంసపాదులా తన తండ్రి అలా నీరుగారి పోయేసరికి రాజుకేం చేయాలో అర్థంకాలేదు. కానీ ఎలాగైనా తను పై చదువులు చదవాల్సిందే. చదువుకున్నాక స్వయంకృషితో తిరిగి సిరాస్తులు సంపాదించుకోలేడా? తండ్రి చాదస్తం కాకపోతే ఈ పాత ఇల్లు ఎన్నాళ్లుం టుంది? అమ్మేసి తను బాగా చదువుకుని పెద్ద లాయరై..."

"ఈ ఆలోచన రాగానే అతని కళ్ళముందు తండ్రి అతని ఆర్థిక పరిస్థితి... అప్పులూ... ఇతర బాదర బందీ ఇవన్నీ బహు స్వల్పంగా దూదిపింజల్లా అయిపోయాయి. అతని కోర్కెమాత్రం హిమాలయ పర్వతంలా పెరిగిపోయింది. అంతే."

అతని ఆలోచనను కార్యరూపంలో పెట్టటానికి "తల్లి" దగ్గరకు పరుగెత్తాడు.

"ఏదైనా తను చేయాలనుకున్నది తండ్రికి చెప్పటా నికే తిరుగులేని ఫలితాన్ని పొందటానికే అతని ఏకైక ఆయుధం అతని కన్నతల్లి."

"సర్వనాశనం! అతని కోరిక తీరటమే..."

"రామనాథం గారిల్లు ఇదేనాండీ..."

"అపుడే భోజనం పూర్తిచేసి భుక్తాయాసం తీర్చుకుంటూ పడకకుర్చీలో నడుంవాల్చిన రామనాథం గారు నెమ్మదిగా లేచి గుమ్మం దగ్గరకు వచ్చారు."

"ఎదురుగా ఎవరో అపరిచిత వ్యక్తి."

"మీరు......"

"నేను మీకు తెలియదులెండి. నన్ను "కామేశం" అంటారు. నేను మీ అబ్బాయి స్నేహితుడిని. "శ్రీనగర్ కాలనీలో ఉంటాము. అవునూ నేనొచ్చి మీకేమయినా ఇబ్బంది కలిగించానా... నొచ్చుకుంటు న్నట్లుగా అడిగాడు కామేశం,"

"అబ్బే! అదేం లేదు. 'రండి! లోపలికు సీతా! కొంచెం మంచినీళ్ళు పట్టా... లోపలున్న భార్యను కేకేశారాయన."

"వస్తున్న వంటింట్లోంచే సమాధానమిచ్చిందా ఇల్లాలు."

"రండి! ఇలా ఈ కుర్చీలో కూర్చోండి."

# ఫైవ్ స్టార్ అనుభవం



గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ అమన్ వి.శేఖర్ 'జీవితంలో తొలిసారిగా బోర్డ్ మీటింగ్‌కి వెళ్ళి ఫైవ్‌స్టార్ హోటల్లో వున్నప్పుడు నిజంగా చాలా 'థ్రిల్' అయ్యాను.

రాత్రి నిద్రపోయేముందు లైట్లార్పుదామంటే స్విచ్ కనిపించలేదు. రూంబాయ్‌ని పిలిచి కాసేపు మాట్లాడి లైటార్పమన్నాను.

మంచం పక్కనే వుంది స్విచ్! అన్నాడు నవ్వేస్తూ.

"తనుకూడా కూర్చుంటూ కుర్చీ చూపించారు."

"కామేశం కూర్చున్నాడు."

"సీతమ్మ మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది."

"ఇంతకీ మీరే పనిమీద వచ్చారు?"

"అదే ఎలా చెప్పాలో తెలియక... సందేహంగా ఆగిపోయాడు కామేశం."

"రామనాథం గారు ఆశ్చర్యపోయారు. ఇల్లు వెతుక్కుంటూ వచ్చి అసలు విషయం చెప్పటానికి ఎందుకా సంశయం?"

"మరేం లేదు. మేమిద్దరం పిల్లలం... మా చెల్లి కవితా, నేను."

"అయితే"

"మా నాన్నగారు హైకోర్టు జడ్జీగా చేసి రిటైర్ అయ్యారు. మా చెల్లికి వివాహం చెయ్యాలని ఇపుడిపుడే ప్రయత్నాలు చేస్తుంటే... మాకు తెలిసినాయన మీ పేరు చెప్పారు."

"నా పేరా? ఎందుకు?"

"అదే మీ అబ్బాయి రాజుకి మా చెల్లినిద్దామనీ..."

"చూడబ్బాయ్... మా రాజుకి... ఇప్పట్లో పెళ్ళిచేసే ఉద్దేశమే లేదు. వాడి కాళ్ళమీద వాడు నిలబడాలని పైగా వాడికి మేనరికం ఉంది."

"అది కాదండీ!"

"ఏది కాదు బాబూ! పెద్దాయన మీ నాన్నగారు న్నారు. ఇటువంటి విషయాలు పెద్దవాళ్ళు మాట్లాడాలి గానీ, మీ లాంటి పిల్లలు కాదు. అయినా మావాడికి మేనరికం ఉంది. వేరే ప్రయత్నాలు చేయనవసరం లేదు. అది కూడా ఇపుడు చెయ్యం. ఇక నువ్వు..."

"ఆయన మాట పూర్తి కాకుండానే మధ్యలోనే ఆపాడు కామేశం."

"ఒక్కసారి మీ అబ్బాయిని కూడా అడిగి."

"అంటే మా అబ్బాయి నా మాట కాదంటాడనా? ఇందాకటి నుంచీ చూస్తున్నాను. ఏదో చిన్నవాడివి తెలిసో తెలియకో వచ్చావు అని చూస్తుంటే రామనాథం గారి కళ్ళు ఎర్రగా అయిపోయాయి."

"అది చూసిన సీతమ్మ వెంటనే తను కలిపించు కుంది."

"చూడు బాబూ! మా వాడికి ఇంకా చదువుకోవ టమో... ఉద్యోగం చూసుకోవటమో... కూడా తేల్చుకోలేదు. మా మేనకోడలిని చిన్నప్పటినుంచీ

అనుకున్నాం. అవకాశమేమైనా ఉంటే మేమే కబుర పిస్తాం. అందుకని ఇప్పట్లో ఆ ప్రయత్నాలే లేవు. ఇ నువ్వు వెళ్ళిరావచ్చు. శాంతంగా చెప్పింది సీతమ్మ.

"కుర్చీలోంచి లేచాడు రాజు."

అపుడే వచ్చాడు రాజు.

"హల్లో! ఇలా వచ్చావేమిటి? షేక్‌హాండ్ అడిగాడు సంబరంగా."

"ఏం లేదురా! నిన్ను చూడాలని వచ్చాడు మధ్యలోనే అంది సీతమ్మ."

"మధ్యాహ్నం కాలేజీలో కలుసుకున్నాంగా. మరి ఆశ్చర్యంగా అడిగాడు రాజు."

"కామేశం" ఏదో చెప్పబోయాడు.

"రాజా! అతనొచ్చి చాలా సేపయ్యిందిర పొద్దుపోతోంది అతన్ని వెళ్ళనీ."

"తల్లి గొంతులోని విచిత్రమైన మార్పు తెలియకపోయినా ఆ మాటలోని కరుకుతనం అర్థ మయింది."

"ఇంకేం మాట్లాడకుండా "కామేశం" బయట వెళ్ళిపోయాడు.

"అతని వెనకే గుమ్మందాకా వెళ్ళిన రాజు నెమ్మదిగా అన్నాడు కామేశం. రేపు కాలేజీ కలుసుకుందాం... ఉంటా. రాజు చేతిని స్నేహపూ కంగా నొక్కి చకచకా వెళ్ళిపోయాడు కామేశం.'

"నెమ్మదిగా వెనుతిరిగాడు రాజు."

"తండ్రి అలాగే మౌనంగా కూర్చున్నాడు."

"సీతమ్మ నెమ్మదిగా వంటగదిలోకి వె పోయింది."

"తల్లి వెనకే వంటగదిలోకి వెళ్ళి ఆమె వెన నిలుచున్నాడు రాజు."

"ఏమిట్రా?"

"అమ్మా... ఏమయింది? నాన్న అలా ఉన్నారే కామేశానికి ఇల్లు ఎలా తెలిసింది? అసలెంద వచ్చాడు? ఆగని ప్రశ్నల వర్షానికి సీతమ్మ ఒక్క కొడుకు ముఖంలోకి చూసింది."

"రాజా... నిజంగా నీకేం తెలియదా?"

"ఏమిటి?"

"అదే... నీ పెళ్ళి గురించి."

"పెళ్ళా...?"

"అవును రాజా! నాకు మొన్నటిదాకా ఆ ఆలో

లేదు. ఎందుకో మా చెల్లికి నీవే తగినవాడివనిపించింది. అదీకాక నేను త్వరలో "అమెరికా వెళ్ళిపోతున్నాను. తిరిగి ఎపుడన్నా చుట్టు చూపుగా రావటమే కానీ ఇంచుమించు అక్కడే సెటిల్ అవుదామని అనుకుంటు న్నాను. అందుకే మా చెల్లి పెళ్ళిచేసి వెడదామని. అదీకాక అమ్మా, నాన్నా పెద్దవారయిపోయారు. అమ్మకయితే నేను "ఫారిన్" వెళ్ళటం మతరామూ ఇష్టంలేదు. కానీ అన్ని అవకాశాలు అందుబాటులో ఉండి కూడా భవిష్యత్తు పాడుచేసుకోవటం ఇష్టం లేదు. నాన్న కూడా అదే అన్నారు. అందుకే మేమందరం ఒక నిర్ణయానికి వచ్చాం. మా చెల్లికి కూడా చెప్పాం. దాని అనుమతితోనే నిన్న మీ ఇంటికి వచ్చాను. మా కవిత నీకు తెలుసుగా బి.కామ్. సెకండియర్ చదువుతోంది. ప్రశ్నార్థకంగా చూచాడు కామేశం.

ఒక్కసారి "కవిత" అందమైన రూపం అతని కన్నుల ముందు నిలిచింది.

ముటీదార్... సన్నగా తెల్లగా మెరుపుతీగలాంటి కవిత.

"ఒక్కసారి ఒళ్ళు పులకరించినట్లు అయింది రాజుకి."

అతనిలోని భావాలను ముఖంమీదే చదువుతూ.

అందుకే అంత నీ ధైర్యంగా మీ ఇంటికి వచ్చాను. మా "కవిత" నీకెలాగూ నచ్చుతుంది. ఇకపోతే మీ నాన్నగార్ని ఒప్పించటం అంత తేలికగా అయ్యే పనిలా లేదు. మీ అమ్మగారంటావా? తప్పకుండా ఒప్పు కుంటారు. నాకు తెలుసు నీ మాటల్లో ఎపుడూ అర్థం అవుతూనే ఉంటుంది. ఆమెకి నీ సుఖం తప్ప ఇంకేమీ అవసరం లేదు.

"నిజమేననుకో... కానీ... చదువు...?"

"అదే... అదే చెప్పబోతున్నాను. అలావద! ఆ చెట్టుక్రింద కూర్చుని మాట్లాడుకుందాం. చనువుగా భుజంమీద చేయివేసి నెమ్మదిగా చెట్టుదగ్గరకు నడి పించుకు వెళ్ళాడు."

"మౌనంగా అతన్ని అనుసరించాడు రాజు."

"నెమ్మదిగా చెట్టుక్రింద చతికిల బడ్డారిద్దరూ."

"చదువు ఎందుకు మానటం... నీ ఇష్టమొచ్చి నంతవరకూ చదువుకో నీకెవరూ అడ్డుచెప్పరు."

"ఒక్కసారిగా రాజు ముఖంలో విచారమేఘాలు అలుముకున్నాయి. నిరాశగా అలా చూస్తూండి పోయాడు."

రాజులోని మార్పు కామేశానికి తెలుస్తూనే ఉంది. అయినా?

అదేమిటి అలా అయిపోయావు. తెలియనట్లు అడిగాడు. అబ్బే! ఏమీలేదు. తడబడ్డాడు రాజు.

"నాకు తెలుసులేవోయ్. నీ ఆర్థిక పరిస్థితి గురించేనా... బలేవాడివే? మా ఇంటి అల్లుడివి అయ్యాక నీకేం తక్కువోయ్. మా చెల్లి ఆస్థి నీది కాదూ! అదీ కాక ఇల్లరికపుటల్లుడివి.

"ఉలిక్కిపడ్డాడు రాజు."

"ఇల్లరికమా?"

"ఏం? ఎందుకలా భయపడతావు. చెప్పు! మాది కూర్చుని తిన్నా తరగని ఆస్థి. ఏదో కాలక్షేపం చదువులు తప్ప మాకు ఉద్యోగాలెందుకు? మా చెల్లి నాటా సరి లక్షలపైమాటే. ఇంక నీకు లోటేమిటి చెప్పు. మీ నాన్నగారు నీ చదువుకోసం ఉన్న ఆ ఒక్క ఇల్లు అమ్మటానికి బాధపడతారని నువ్వేగా చెప్పావు. ఇప్పుడలా చేయనవసరం లేదు. జీవితాంతం వారు హాయిగా ఆ ఇంట్లోనే ఉండవచ్చు. పైగా ఉన్న ఊరేగా. నువుకూడా అప్పుడప్పుడు చూసి రావచ్చు. దేనికింత బాధ ఎందుకోయ్.

"తేలిగ్గా అన్నాడు కామేశం."

"ఒక్క క్షణంలో తెప్పరిల్లాడు రాజు."

"నిజమే! కామేశం చెప్పినట్లు... అందులో తప్పేముందీ! తాను వారికేమి అన్యాయం చేయటం లేదే. ఇంకా ఒకరకంగా మేలే చేస్తున్నాడు. ఉన్న ఇల్లు అమ్మకుండా ఆపి ఇంకా కావాలంటే చిన్నచిన్న అప్పులు కూడా తీర్చేయవచ్చు. పెళ్ళి అయినాక ముసలితనంలో స్వంత ఇంట్లో కృష్ణారామా అంటూ విశ్రాంతి తీసుకోవచ్చు."

"లక్షల ఆస్థి... బంగారు బొమ్మలాంటి భార్య... కోరి తనని చేసుకోమని అడుగుతున్నారు. వారు కావాలనుకుంటే తన తలతన్నేవాడిని తేగలరు. మొదటినుంచీ తను తెలిసినవాడు కాబట్టి తనని అడుగుతున్నారు కానీ వారికి తనలాంటివాడు దొర క్కా? అయినా ఇదంతా తన అదృష్టం ఇల్లరికం అయితే మటుకేం? పాపం! వారి ఒక్కగానొక్క కొడుకు "ఫారిన్" వెడుతున్నాడు. ముసలివాడు! అంత ఆస్థి? ఎలా చూసుకోగలరు? సానుభూతితో కాబోయే అత్తామామలను తలుచుకున్నాడే గానీ......

"తానూ తన తల్లిదండ్రులకు ఒక్కడినేనని వారూ ఒక్కగానొక్క కొడుకు చేతుల్లో తనువు చాలించి "పున్నామనరకం" నుంచీ విముక్తులవాలని కోరుకుంటు న్నారనీ ఆ సుపుత్రుడికి తెలియదు."

అందుకే ఎలాగైనా తండ్రినొప్పించి లేకుంటే ఎదిరించి అయినా ఈ పెళ్ళి చేసుకుని "ఇల్లరికపు టల్లుడి"గా సర్వసౌఖ్యాలు అనుభవించాలనీ ఉవ్విళ్ళూ రుతూ కామేశం వంకచూశాడు.

"అతని కంటి మెరుపులోనే కామేశానికి సమాధా నం దొరికింది. తృప్తిగా తలఊపాడు.

"కొడుకంటూ నీకూ ఒకడున్నాడూ"

వాడు గుండెను నివాడో అమ్ముకున్నాడు.

విన్ను కడసారైనా చూడ......

"రామకృష్ణ... పండిత... పామరుల హృదయాలు కరిగేలా పాడే ఆ పాట ఈ సారి రాజుని ఆకర్షించలేదు. అతన్ని ఆకర్షించేది అందమైన భార్య... అంతులేని సంపదా"

అందుకే......

అన్నారు పెద్దలు...

"ధన మూల మిదం జగత్" అని.



## అందం ముఖ్యం!

టెన్నిస్‌లో ప్రతిభ గురించి కాదు నన్ను మీరు పొగడాల్సింది. నా అందం గురించి మీరు వేసే ప్రశంసలే నాకు ఆనందం కలిగిస్తాయి అంటోంది యువ టెన్నిస్ స్టార్ గాబ్రియేలా సబాటిని.



## నా కాపురం కూల్చేస్తున్నారు!

పూజాబేడి, ఏక్తా నామీద కక్షకట్టారు. అవకాశం దొరికిన చోటల్లా నేను స్వలింగ సంపర్కుణ్ణని ప్రచారం చేస్తున్నారు. దీనితర్వాత ఇంకేమని ప్రచారం చేస్తారో కాని వారిద్దరూ నా కాపురాన్ని కూల్చేయ్యాలని మాత్రం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పత్రికలవారితో చెప్పి తెగ ఆందోళన పడిపోతున్నాడు ఆదిత్యపంచోలి.